క్లుప్తంగా

ఎస్సీ వర్గీకరణ విషయాన్ని పునరాలోచించాలి



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న మాల సంఘం నేతలు

నరసాపురం: ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని నరసాపురం నియోజకవర్గ మాల పోరాట సమితి అధ్యక్షుడు సోడదాసి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ వద్దంటూ గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేడ్కర్ సెంటర్‌లో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ వర్గీకరణ కారణంగా మాలలు దారుణంగా నష్టపోతారని అన్నారు. సంఖ్యాబలంలో ఎక్కువ శాతం ఉన్న మాలల ప్రయోజనాలు దెబ్బతింటాయన్నారు. కార్యక్రమంలో నాయకులు వర్ధనపు ఏసురత్నం, బొల్లవరపు విజయభాస్కర్, అడిదల శరత్, కాకిలేటి ఆనంద్, వర్ధనపు సుధాకర్, సోడదాసి రత్నరాజు పాల్గొన్నారు.

ఉత్తమ పౌరులుగా ఎదగాలి



విద్యార్థులకు నగదు బహుమతులు అందిస్తున్న సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు పద్మావతి

పెనుగొండ: దేశ నాయకులను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని పెనుగొండ మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి అన్నారు. గురువారం ఇలపర్రులోని జెడ్పీ పాఠశాలలో 2023–24 సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ చూపిన పదవ తరగతి విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు పడపట్ల పద్మ నాగేశ్వరి, మాజీ సర్పంచ్ కేతా సత్తిబాబు, ఉప సర్పంచ్ పిల్లి దుర్గారావు, సాదే గోపాలం, కటికతల మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాల అందజేత



తూర్పుతాళ్లు హైస్కూల్ విద్యార్థులతో మన సేవా సంస్థ పూర్వ విద్యార్థులు

నరసాపురం రూరల్: మండలంలోని తూర్పుతాళ్ల ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి చదివే విద్యార్థుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినవారికి గురువారం మన సేవా సంస్థ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అదే పాఠశాలలో 1998–1999 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు మన సేవా సంస్థ పేరుతో సేవా కార్యక్రమాలు చేపట్టారు. గతేడాది పదో తరగతిలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు వరుసగా రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు నగదుతో పాటు జ్ఞాపికను అందించారు. అలాగే ఆరు నుంచి తొమ్మిది తరగతుల్లో ప్రతిభ కనబర్చిన మొదటి మూడు శ్రేణుల్లోని విద్యార్థులకు ప్రోత్సాహకాలను, జ్ఞాపికలను అందించారు.

కొత్త భవనంలోకి తహసీల్దార్ కార్యాలయం

పాలకోడేరు: మండల వ్యవస్థ నాటి నుంచి చిన్న భవనంలో కొనసాగుతున్న పాలకోడేరు మండల తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం నూతనంగా నిర్మించిన సచివాలయ భవనంలోకి తరలించారు. 1983లో మండల వ్యవస్థ ఏర్పడినప్పుడు కొంతకాలం ప్రస్తుత పంచాయతీ భవనంలో నడిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఎదురుగా గల భవనంలోకి మార్చారు. అయితే అది చిన్న భవనం కావడం, కాలక్రమంలో శిథిలావస్థకు చేరుకుంది. ఎక్కడికక్కడ శ్లాబ్‌లు పెచ్చులూడి వర్షపు నీరు లీకేజీ అవ్వడంతో ఫ్లోరింగ్ దిగిపోయింది. దీంతో రికార్డ్సను భద్రపరచడం తలకు మించిన భారంగా మారింది. ఎన్నికల అనంతరం కొత్తగా వచ్చిన తహసీల్దార్ నడింపల్లి భారతి విజయలక్ష్మి వచ్చిన కొద్ది కాలానికే పరిస్థితులను అవగాహన చేసుకొని, ఉన్నతాధికారులతో చర్చించి నూతనంగా నిర్మించిన సచివాలయం భవనంలోకి మార్చారు. కలెక్టర్ సి.నాగరాణి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణరాజు, కొత్తపల్లి నాగరాజు, కునాధరాజు మురళీకృష్ణంరాజు, గాదిరాజు సూర్యనారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

భీమవరం(ప్రకాశం చౌక్): పట్టణ ఇలవేల్పు శ్రీమావుళ్లమ్మ అమ్మవారి నిత్యాన్నదాన పథకానికి చినఅమిరానికి చెందిన కోసూరి రజత్ రాజు, జయలక్ష్మి ప్రత్యూష దంపతులు రూ.లక్ష, వేగేశ్న ప్రవీణ్ వర్మ, ప్రజ్ఞ దంపతులు రూ.లక్ష విరాళంగా అందించారని ఆలయ ఈవో, సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలిపారు. దాతలకు అర్చకుడు కొప్పేశ్వరరావు వేద ఆశీర్వచనాలు, అమ్మవారి శేష వస్త్రం అందించారు.

స్వాతంత్ర్య స్ఫూర్తితో ముందుకెళ్లాలి

- మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు
- ఊరూవాడ ఉత్సాహంగా స్వాతంత్ర్య వేడుకలు



నరసాపురం: వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



నరసాపురం: 78 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ముదునూరి, వైఎస్సార్ సీపీ శ్రేణులు

నరసాపురం: ఎందరో మహానుభావుల బలిదానాలు, ప్రాణత్యాగాలు, పోరాటాలు ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్య భారతాన్ని వారి స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం నరసాపురంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రైల్వేస్టేషన్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ముదునూరి జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలని కోరారు. అనంతరం 78 అడుగుల జాతీయ పతాకంతో పట్టణంలో ముదునూరి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ర్యాలీ చేశారు. శివాలయం సెంటర్ వద్ద గాంధీజీ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం స్టీమర్‌రోడ్డు జంక్షన్ వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించారు. ఆ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, వైఎస్సార్ సీపీ కేంద్రపాలకమండలి సభ్యుడు పీడీ రాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బర్రి శంకరం, షేక్ బులిమస్తాన్, మాజీ జడ్పీటీసీ చాగంటి సత్యనారాయణ, కామన బుజ్జి. గొట్టుముక్కల సూర్యనారాయణ, వైకెఎస్, పప్పుల రామారావు, ఎంపీపీ మైలాబత్తుల సోనీ, జెడ్పీటీసీ సభ్యుడు రాధాకృష్ణ, కౌన్సిలర్లు సఖినేటిపల్లి సురేష్, సోమరాజు గంగాభవానీ, పతివాడ పద్మ, చిట్టూరి కృష్ణ, అడిదల శరత్, పార్టీ పట్టణ,మండల, యూత్ అధ్యక్షులు భూసరపు జయ, దొంగ మురళీకృష్ణ, ఆబోతు అర్జున్ చదలవాడ మెర్లిన్, తెన్నేటి గిరి, బందన పూర్ణచంద్రరావు, తిరుమాని నాగరాజు.



మొగల్తూరు: గాంధీ బొమ్మ సెంటర్లో జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రసాదరాజు

ముసూడి రత్నం, కాకిలేటి మధు, తెన్నేటి గిరి, కొల్లాబత్తుల రవికుమార్ పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

వివిధ రాజకీయపార్టీలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ ఎంఏ అంబరీష్ జాతీయజెండా ఆవిష్కరించారు. వైఎస్ కళాశాలలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్



నరసాపురం: శ్రీసూర్యా పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ, బీజీబీఎస్ మహిళా కళాశాలలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్, సూర్యా కళాశాలలో కరస్పాండెంట్ ఘంటశాల బ్రహ్మాజీ, గౌతమి విద్యాసంస్థల్లో కరస్పాండెంట్ చినిమిల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు.

మొగల్తూరు: 78వ స్వాతంత్ర్య దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మొగల్తూరు పాలపర్తివారిపేటలో, గాంధీ బొమ్మల సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు జెండా



నరసాపురం రూరల్: తహసీల్దార్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయకర్

ఎగురవేశారు.రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మెల్యే నాయకర్ జెండా ఏగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంపీపీ అందే సూర్యావతి, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాబ్జి, సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఉపసర్పంచ్ బోణం నర్సింహరావు, నాయకులు మోటుపల్లి రాంభాస్కరరావు, దొంగ మురళీ కృష్ణ, పడవల సత్యనారాయణ, మేడిది బాబూరావు, పాస్టర్ జి.యేసేబ్ రాజు పాల్గొన్నారు. మొగల్తూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సిహెచ్ విద్యాపతి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అందే సూర్యావతి, వైస్ ఎంపీపీలు కవురు సీతామహలక్ష్మి, కైలా సుబ్బారావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జి.వాసు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు.

నరసాపురం మండలంలో..

నరసాపురం రూరల్: మండలంలో స్వాతంత్ర్య వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజరాజేశ్వరి నేతృత్వంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మైలాబత్తుల సోనీ, డీఎల్‌పీఓ ఆఫీసులో డీఎల్‌పీఓ యూఎస్ఎస్ శ్రీనివాస్ జెండా ఎగురవేశారు. రుస్తుంబాదలోని అంతర్జాతీయ లేస్‌ట్రేడ్ సెంటర్ (ఐఎల్‌టీసీ)లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హస్తకళల ఎగుమతి ప్రోత్సాహకసంస్థ (ఈపీసీహెచ్), అంతర్జాతీయ లేసుట్రేడ్ సెంటర్ కన్వీనర్ కలవకొలను నాగ తులసీరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

మహనీయుల త్యాగాలు ఆదర్శనీయం



పాలకొల్లులో వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న పార్టీ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



పాలకొల్లు గాంధీబొమ్మల సెంటర్‌లో పతాకాన్ని ఎగురవేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పాలకొల్లు అర్బన్: భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహనీయులు చేసిన ప్రాణత్యాగాలు భావి తరాలకు ఆదర్శనీయమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద గురువారం గుడాల గోపి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. అలాగే వైఎస్సార్‌సీపీ జెండాను డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ ఎగురవేశారు.రాహుల్ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమం వద్ద జాతీయ పతాకాన్ని గుడాల గోపి ఎగురవేసి వృద్ధులకు, మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు గంటా నరేష్‌బాబు, నక్కా ఇర్మియారాజు, ఉచ్చుల స్టాలిన్, పెచ్చెట్టి కృష్ణాజీ, చెన్ను విజయ్ గుర్రాల వెంకట్రావు, జోగి వెంకటేశ్వరరావు, జోగాడ ఉమామహేశ్వరరావు, మోకా నరసింహరావు, కల్యాణం గంగాధరరావు, పాలపర్తి కుమారత్నం, దాసరి సత్యనారాయణ, సన్నిశెట్టి లీలాభవన్నారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే గాంధీబొమ్మల సెంటర్‌లో మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుణ్ణం నాగబాబు, జడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, దొమ్మేటి వెంకట్రావు, కోరాడ శ్రీనివాసరావు, మోర్త గిరీష్, మద్దా చంద్రకళ, బండి రమేష్, పుల్లూరి నరేష్, కొర్రగింజల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి జెండాను ఎగురవేశారు. శివదేవునిచిక్కాల జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ అంబేద్కర్ విద్యాజ్యోతి



యలమంచిలి: మట్లపాలెం గాంధీ పార్కులో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

స్కాలర్‌షిప్ ను పాఠశాలలోని ఎస్సీ, ఎస్టీలకు చెందిన ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున కెనారా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ అందజేశారు.

ఊరూవాడా ఘనంగా వేడుకలు

పాలకొల్లు పట్టణంలో వాడవాడలోనూ, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల వద్ద 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ టి రాజరాజేశ్వరి, డీఎన్నార్ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ శోభారాణి, ఛాంబర్స్ డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో కారుమూరి వెంకట నరసింహారావు, మునిసిపల్ కార్యాలయ ఆవరణలో మునిసిపల్ కమిషనర్ పార్థసారథి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ యడ్ల దుర్గాకిషోర్ జాతీయ జెండాను ఎగురవేశారు.

యలమంచిలిలో...

యలమంచిలి: దేశాభివృద్ధికి కృషి చేయడమే నిజమైన దేశ భక్తి అని స్వాతంత్ర్య సమరయోధుడు పేరిచర్ల సుబ్బరాజు మనవడు పేరిచర్ల రవివర్మ అన్నారు. మట్లపాలెం గ్రామంలోని గాంధీ



పోడూరు: మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సుమంగళి సాగర్

పార్కులో గురువారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో ఆయన పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే మండలంలోని 32 గ్రామాల్లో మంగళవారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే గతేడాది పదవ తరగతి పరీక్షల్లో ఏనుగువానిలంక హైస్కూల్లో 22 మంది విద్యార్థులు 450 కంటే ఎక్కువ మార్కులు సాధించారు. వారందరికీ గ్రామానికి చెందిన భీమవరం బాంబే స్వీట్స్ అధినేత పాతూరి బాపిరాజు రూ.2.20 లక్షలు అందజేశారు.

పోడూరులో..

పోడూరు: మండలవ్యాప్తంగా వాడవాడలా గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, ఎంపీడీఓ డి.సుహాసిని పాల్గొన్నారు. కవిటంలో పరకాల ట్రస్ట్ నిర్వహించిన వేడుకల్లో పోడూరి కృష్ణమూర్తి జాతీయజెండాను ఎగురువేశారు. ఎస్‌బీఐ బీఎం సతీష్, డాక్టర్ పావని, జనార్ధన్ పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వాతంత్ర్య పండుగ



పెనుగొండ: వాసవీ శాంతిధాంలో దేశ పతాకాలతో వాసవీ మాత అలంకరణ



పెనుగొండ: ఎంపీడీవో కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ పూతినీడి పెద్ద

పెనుగొండ: పంద్రాగష్టు వేడుకలు పెనుగొండ, ఆచంట మండలాల్లో వాడవాడలా అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం 78వ స్వాత్రంత్య దినోత్సవం సందర్భంగా చిన్నారులు దేశ నాయకుల వేషధారణల్లో అలరించారు. పెనుగొండ ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), పంచాయతీలో సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ శాస్త్రి, మండలంలోని గ్రామాల్లో సర్పంచ్‌లు దండు పద్మావతి, చింతపల్లి గనిరాజు, కడలి బేబీ అన్నపూర్ణ, దంపనబోయిన రూపవతి, తోట వెంకటరత్నంలు, జెడ్పీ పాఠశాల వద్ద జెడ్పీటీసీ సభ్యురాలు పోడూరి గోవర్ధన రామయ్య, ఎస్వీకేపీ విద్యా సంస్థల్లో సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ కె.రామచంద్రరాజు తదితరులు జాతీయ జెండాను ఎగురవేశారు. గాంధీ బొమ్మల సెంటర్‌లో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పతాకావిష్కరణ చేశారు.

ఆచంట మండలంలో

ఆచంట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి పతాకావిష్కరణ చేసారు. కొడమంచిలిలో సర్పంచ్ సుంకర సీతారామ్, పెనుమంచిలిలో గణేషుల శేషవేణి సుబ్బారావు, ఆచంట వేమవరంలో జక్కంశెట్టి చంటి, కందరవల్లిలో బోడపాటి బుల్లియ్యలు పతాకావిష్కరణ చేశారు. కొడమంచిలిలో చిన్నారులు దేశ నాయకుల వేషధారణల్లో అలరించారు.

పెనుమంత్రలో..

పెనుమంత్ర: 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం పెనుమంత్ర మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుమంత్ర తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వై రవికుమార్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి, మార్టేరు వ్యవసాయ



పెనుమంత్ర: మార్టేరు సెంటర్‌లో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ఆచంట ఎమ్మెల్యే పితాని

పరిశోధనాస్థానం వద్ద సహ సంచాలకులు డాక్టర్ టి శ్రీనివాస్, పెనుమంత్ర,మార్టేరు గ్రామపంచాయతీల వద్ద ఆయా సర్పంచ్‌లు తాడిపర్తి ప్రియాంక, మట్టాకుమారిరాము జాతీయ జెండాలను ఎగురవేశారు. మార్టేరు, పెనుమంత్ర జెడ్పీ ఉన్నత పాఠశాలల వద్ద దాతల సహకారంతో మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ పి.పద్మజ, డిప్యూటీ తహసీల్దార్ కె.ఎలియమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షులు తమనంపూడి వీర్రెడ్డి, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు ఓడూరు సర్పంచ్ బుర్రా రవికుమార్ పాల్గొన్నారు.

పోరాటయోధుల చరిత్ర తెలుసుకోవాలి

భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పోరాటయోధుల చరిత్రను విద్యార్థులకు చెప్పాలని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. మార్టేరు సెంటర్‌లో రూ. 2 లక్షల వ్యయంతో దాత తేతలి సోమిరెడ్డి నిర్మించిన జాతీయ జెండా నూతన స్థూపాన్ని గురువారం ఆయన ఆవిష్కరించారు. ముందుగా నూతన స్థూపంపై జాతీయ జెండాను ఎగురవేశారు.

మాధవాయిపాలెం ఫెర్రీ వేలం జరిగేనా?

- మూడుసార్లు టెండర్లు పిలిచినా ఆసక్తి చూపని పాటదారులు
- ప్రారంభపు పాట ధర తగ్గిస్తూ జేఏసీ తీర్మానం

నరసాపురం రూరల్: నరసాపురం మండల పరిషత్ ఆధీనంలోని మాధవాయిపాలెం ఫెర్రీ వేలం పాట జరిగేనా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఆర్థిక సంవత్సరం ప్రారంభమై సుమారు ఐదు నెలలు గడుస్తున్నప్పటికీ నేటికీ ఫెర్రీ వేలం ఖరారు కాకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. 2024–2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ ఏడాది ప్రారంభంలో పాట నిర్వహించాల్సి ఉండగా అది జరగలేదు. ఈ లోపుగా సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. దీంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఫలితంగా రేవుపాట నిర్వహించ లేని పరిస్థితి ఏర్పడింది. ఉభయ గోదావరి జిల్లాల జేఏసీ సమావేశమై 2023–2024 ఆర్థిక సంవత్సరానికి పాట దక్కించుకున్న పాటదారునికే ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి



నరసాపురం - మాధవాయిపాలెం రేవులో పంటు (ఫైల్)

రోజువారి చెల్లింపులు చేసే విధంగా ఫెర్రీ నిర్వహణ బాధ్యత అప్పగించారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఫెర్రీ వేలం పాట కోసం ప్రారంభపు ధరగా రూ.3.61 కోట్లుగా నిర్ణయిస్తూ మూడు సార్లు టెండర్లు పిలిచారు. అయితే పాటదారులెవరూ టెండరు షెడ్యూళ్లను కొనుగోలు చేసేందుకు మందుకు రాకపోవడంతో పాట ఖరారు కాలేదు.

ఇంకా రాని అనుమతులు

వేలం పాడేందుకు పాటదారులు ముందుకు రాకపోవడం జేఏసీ తిరిగి సమావేశమై రూ.64 లక్షలు తగ్గించి ప్రారంభపు పాట ధర రూ.2.97 కోట్లుగా నిర్ణయించింది. జేఏసీ నిర్ణయాన్ని ఆగస్టు 1న జిల్లా ఉన్నతాధికారులకు మండల పరిషత్ అధికారులు పంపారు. అయితే సుమారు 15 రోజులు గడుస్తున్నప్పటికీ అధికారులు ఎలాంటి అనుమతులు ఇవ్వడం లేదు. ఫైల్ తమ వద్దే ఉంచుకుని ఏ నిర్ణయం వెలువరించకుండా రోజులు గడిపేస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. సఖినేటిపల్లి లంకవాసులకు సాంప్రదాయంగా వస్తున్న పంటు ప్రయాణ టిక్కెట్ రాయితీని అధికారికం చేయాలని ఇటీవల కాలంలో పెంచిన పంటు చార్జీలను తగ్గించాలని తదితర డిమాండ్‌లు జేఏసీ మీటింగ్‌లో చర్చకు వచ్చాయి. అయితే ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రేవులో రాకపోకలు నిలిపివేసిన కాలానికి పాటదారుడు చెల్లింపు చేయకుండా మినహాయింపుని చ్చే అవకాశాన్ని టెండరు షెడ్యూల్‌లోనే పొందుపరచాలని పలువురు పాటదారులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది రేవు పాట జరిగేనా..? అనే అంశం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం రేవు నిర్వహణ బాధ్యత నరసాపురం మండల పరిషత్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ ఉద్యోగులతో నిర్వహిస్తున్నారు.